మహబూబాబాద్ రూరల్: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఇనుగుర్తిలో..

కేసముద్రం: అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

గూడూరులో..

గార్ల పట్టణంలో ..

కొత్తగూడలో..

తొర్రూరులో ..

నర్సింహులపేటలో..

పెద్దవంగరలో..

లగచర్ల రైతులకు మద్దతుగా..

- **బీఆర్ఎస్ పోరుబాట**
- **అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాల అందజేత**

లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైళ్లో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ పోరుబాట పట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాల ను సమర్పించింది. పేద దళిత, గిరిజన రైతుల భూ ములను లాక్కొని అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని, లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.

లగచర్ల రైతుల భూములను వెనక్కి ఇవ్వాలి
మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి, డిసెంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా లాక్కొన్న లగచర్ల గిరిజనుల భూములను వెనక్కి ఇవ్వాలని, రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం కురవి గుడిసెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద దళిత, గిరిజన రైతుల భూములను లాక్కొని అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్లు దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, గుగులోత్ రవి, రాజూనాయక్, నూతక్కి నర్సింహరావు, చిన్నం భాస్కర్, వెంకటరమణ, విజయ్, వెంకన్న పాల్గొన్నారు.

రైతులకు సంకేళ్లు సిగ్గుచేటు
మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు: దేశానికి అన్నంపెట్టి రైతులపై అక్రమ కేసులు పెట్టి, చేతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే స్థానిన నాయకులతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీల ఏర్పాటును వ్యతిరేకించి, భూములు ఇవ్వమన్న లగచర్ల రైతులను సీఎం రేంవత్‌రెడ్డి ఇబ్బందిపెడుతున్నారని అన్నారు. లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, నాయకులు బత్తిని అనిల్, వెంకటేశ్వర్‌రెడ్డి, బోజానాయక్, ఆకుల జగ్గయ్య, మాన్‌సింగ్, మురళి, శ్రీనివాస్, ప్రవీణ్‌రావు, విజయ్, మహేశ్, రవి, హెచ్ అశ్విన్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిది పాపాల పాలన

మహబూబాబాద్ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదని, పాపాల పాలన అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తేళ్ల శ్రీను మాట్లాడుతూ.. అమాయకులైన లగచర్ల గిరిజన రైతులను జైలు.పంపి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, వారిలో ఓ రైతు శ్వాస సంబంధిత వ్యాధి బాధపడుతుంటే చేతులకు బేడీలు వేసి వైద్యానికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల రైతులకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలన్నారు. లగచర్ల రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లూనావత్ అశోక్‌నాయక్, మహబూబ్ పాషా, బోడ లక్ష్మణ్‌నాయక్, మార్నేని రఘు, కత్తుల ఎలెందర్, దామూనాయక్, నవీన్‌నాయక్, రామచంద్రూనాయక్, షేక్‌ఖాదర్‌బాబా, నర్సింగ్, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

అరాచకం సరికాదు

కొత్తగూడ : లగచర్ల రైతులపై సీఎం రేవంత్‌రెడ్డి పాశవికంగా వ్యవహరించడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణుయాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూనాయక్, నాయకులు సంతోష్, మాజీ వైస్ఎంపీపీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్, చింతఅనిల్, రావోజీనాయక్, శ్రీను, అశోక్, బాలకొమురు, పెండ్లి సాయిలు పాల్గొన్నారు.

మొండి వైఖరి వీడాలి

గూడూరు : లగచర్ల రైతులపై అక్రమకేసులు పెట్టి, జైల్లో వేసినందుకు నిరసనగా మండల కేంద్రంలో మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, మండలప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, నాయకులు భూక్యా సురేశ్, బోడ ఎల్లయ్య, వల్లెపు శ్రీనివాస్, బోడ కిషన్, శ్రీహరి, స్టాలిన్, బెజ్జం రమేశ్, రాజన్న, నాగరాజు, విజయ్, హరి, మహేందర్, శ్రీను, సురేశ్, మల్లేశ్, భిక్షపతి, రాములు పాల్గొన్నారు.

లగచర్ల రైతులను విడుదల చేయాలి

ఇనుగుర్తి : లగచర్ల రైతుల అక్రమ అరెస్టుకు నిరసనగా కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగన్న, మాజీ ఎంపీటీసీ రజితాశ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్, రైతు కో ఆర్డినేటర్ మంగ్యానాయక్, రజినీకాంత్, మనోజ్, శ్రీను పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : దేశానికి అన్నం పెడుతున్న రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. లగచర్ల రైతులను విడుదల చేయా లని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మం డల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు మోడెం రవీందర్‌గౌడ్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, కముటం శ్రీనివాస్, సట్ల వెంకన్న, రమేశ్, గంధసిరి సోమన్న, కొమురమల్లు, వీరూనాయక్, బిర్రు వెంకన్న, సంపత్, వెంకన్న, శరత్ పాల్గొన్నారు.

గిరిజన రైతులకు న్యాయం చేయాలి

గార్ల: లగచర్ల గిరిజన రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నా రు. ఈ మేరకు మంగళవారం గార్ల పట్టణంలో అంబేద్కర్‌విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేశ్, షఫీ, వెంకట్, ఉమేశ్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

నర్సింహులపేట : లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తేయాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ మాజీ అధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ సీతారాంనాయక్, నాయకులు లిం గారెడ్డి, శ్రీశైలం, నరేశ్, సురేశ్, యుగేంధర్, బిచ్చూనాయక్ పాల్గొన్నారు.

తొర్రూరు, పెద్దవంగరలో..

తొర్రూరు/పెద్దవంగర : కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాల ని తొర్రూరు, పెద్దవంగర బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం వారు స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, తొర్రూరు, పెద్దవంగర మండలాల ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, అంకూస్, కాలూనాయక్, జనార్దన్‌రాజ్, యాకయ్య, వీరారెడ్డి, రాయశెట్టి వెంకన్న, వెంకటరెడ్డి, ఉప్పలయ్య, మయూరి వెంక న్న, విజయ్‌కుమార్, శీను, కిరణ్, పినాకపాణి, వినయ్, ప్రకాశ్, కళావతి, విజయ, లలిత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

మహబూబాబాద్ రూరల్ : పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెన్షనర్ల ఆరోగ్య సంక్షేమ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జీఆర్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మైస నాగయ్య, డీటీవో సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

కేసముద్రం, డిసెంబర్ 17: రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు రుణమాఫీని అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్తినేని పాపారావు, వేల్పుగొండ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాలి

కురవి : కురవి మండల కేంద్రం శివారులోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు గుడిసెవాసులు ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, దూదికట్ల సారయ్య, సత్యనారాయణ, యాకయ్య, రుక్మిణి, సరస్వతి, నాగమణిరాధా, విజయ, రమణమ్మ, వాణి, నాగమణి పాల్గొన్నారు.

అనుమతిచ్చి అడ్డుకోవడం అన్యాయం...
టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు రవి

తొర్రూరు/పెద్దవంగర, డిసెంబర్17 : రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60వేల మంది జీపీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్‌కు అనుమతినిచ్చి, అర్ధరాత్రి సంఘం నాయకులు, కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడమేంటని తెలంగాణ ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు నిరసనగా మంగళవారం తొర్రూరులోని గాంధీవిగ్రహం ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే డిసెంబర్ 20 తర్వాత నిరవధిక సమ్మెలోకి పోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడిన బీకు, తొర్రూరు, పెద్దవంగర మండలాల అధ్యక్షులు గుండాల సోమనర్సయ్య, కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిలింగం పాల్గొన్నారు.

కడుపు నొప్పి భరించలేక రైతు ఆత్మహత్య

దంతాలపల్లి, డిసెంబర్ 17: కడుపు నొప్పి భరించలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన గుగులోత్ వీరన్న (51) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పది రోజులుగా కడుపులో నొప్పి రావడంతో దవాఖాన వెళ్లి మందులు తెచ్చుకున్నాడు. అయినా తగ్గకపోవడంతో ఈ నెల 16న ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. అతడి భార్య శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాల్వకు మరమ్మతు చేయించాలి

నెల్లికుదురు, డిసెంబర్ 17 : తుమ్మల బందం కాల్వకు మరమ్మతు చేయించి, రైతులు కష్టాలను తీర్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గునుగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెగిన తుమ్మలబంధం కాల్వను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కాల్వ ద్వారా మధనతుర్తి, మునిలగవీడు, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట రైతుల పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. మరమ్మతు చేయించకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు, రైతులు కే జనార్దన్, జీ యాకయ్య, గట్టు సోమయ్య, నిమ్మల లచ్చమ్మ, బిర్రు ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆనకట్టకు మరమ్మతు చేపట్టాలి

మరిపెడ, డిసెంబర్ 17 : ఆనకట్ట మరమ్మతు పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల నాయకుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ప్రతినిధి బృందం మండలంలోని తానంచర్ల గ్రామంలో పర్యటించి తెగిపోయిన ఆనకట్టను పరిశీలించింది. అనంతరం మాట్లాడుతూ.. భారీ వర్షాలకు రెండు వైపులా ఆనకట్ట పూర్తిగా ధ్వంసం కావడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందిపడుతున్నారని, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆనకట్ట పరిధిలోని రైతులు వెంకన్న, భూక్యా సేవ్య, కీర్య, మంగ్య, రూప్ల, నరేశ్, మంత, అనిత, రాములు పాల్గొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నర్సింహులపేట, డిసెంబర్ 17 : మండలంలోని జయపురం శివారు ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం జయపురం శివారు వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో ఆర్ఐ అఖిల్ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో దాడిచేసి 6 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.

మరిపెడలో రెండు..

మరిపెడ : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆర్ఐ శరత్ చంద్రగౌడ్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బందితో వెళ్లి గిరిపురం గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని, సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామన్నారు.

దర్యానాయక్‌కు ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 17 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు జాటోత్ దర్యానాయక్‌కు మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద స్థానిక గిరిజన సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. రజాకార్ల ఆగడాలను అరికట్టడంలో దర్యా నాయక్ ప్రధానపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ వెంకన్న, హరినాయక్, కిషన్, వెంకన్న, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

మరిపెడ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరీయల్‌తోపాటు సాయంత్రం స్నాక్స్ కోసం పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు కవిత, యాకయ్య, సుధాకర్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

దంతాలపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిసాన్‌నాయక్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా అభియాన్‌లోని వివిధ శాఖలో 15ఏండ్లుగా పనిచేస్తున్న 19,300మంది ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమవేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రమేశ్ పాల్గొన్నారు.

రైతు దీక్షకు రెడ్యా మద్దతు

దీక్షకు మద్దతు తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కురవి, డిసెంబర్ 17 : దళిత పేద రైతు సొసైటీలో తీసుకున్న రుణం రూ.83 వేలు ప్రభుత్వం మాఫీ చేయలేదని, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం రూ.2 లక్షలు మాఫీ చేసినట్లు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విమర్శించారు. తట్టుపల్లి దళిత రైతు చేపట్టిన దీక్ష మంగళవారం నాటికి మూడో రోజుకు చేరగా, రెడ్యానాయక్ మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోటలాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి. గోవర్ధన్‌రెడ్డి, గుగులోత్ రవి నాయక్, బాదావత్ రాజూనాయక్, నూతక్కి నర్సింహారావు, బానోత్ రాము, మాలోత్ సూర్యానాయక్, కొండపల్లి శ్రీదేవి, పెద్ది వెంకన్న పాల్గొన్నారు.

20 వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక

డోర్నకల్, డిసెంబర్ 17: డోర్నకల్ బ్రిలియంట్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 20న ఉదయం వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ (బాలురు,బాలికలు) జట్లను ఎంపిక చేయనున్నట్లు మహబూబాబాద్ జిల్లా వెయిట్, పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ మండలోజు సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికకు సీనియర్ లిఫ్టర్స్ మారబోయిన రాంభద్రం, మారబోయిన లక్ష్మీనారాయణ, బుట్టి అశోక్‌కుమార్, లక్ష్మణ్ రిఫెర్లు వ్యవహరిస్తారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులకిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో నిర్వహిస్తున్న దీక్షకు జిల్లా ఆటో యూనియన్ తరపున సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఆర్భాటంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహాంకాళి వీరన్న, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టు

కేసముద్రం, డిసెంబర్17 : సమస్యలు పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న జీపీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతియుత పద్ధతిలో నిరసన తెలపడానికి వెళ్తున్న జీపీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టు అయిన వారిలో జాటోత్ మంగీలాల్, కొమురయ్య, రాములు, ఉమాప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ, చందు ఉన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట, డిసెంబర్ 17: జీపీ సిబ్బంది ఉద్యోగ భద్రత, వేతనల పెంపు కోసం హైదరాబాద్‌లో ధర్నా చేసేందుకు వెళ్తున్న జీపీ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బేతమల్ల రమేశ్, ఎండీ షఫీ, కృష్ణ, దేవేందర్, వెంకన్న, మల్లయ్య, రవి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నెల్లికుదురు: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జీపీ కార్మికులు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లారని, దీంతో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు స్తంభించి, రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయిందని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. జీపీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా స్పందించడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకన్న, శ్రీను, వెంకటయ్య, బయమ్మ పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని పాఠశాల ఆవరణలో నిర్మించొద్దు

చిన్నగూడూరు, డిసెంబర్ 17 : జీపీ భవనాన్ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మించొద్దని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన చెక్కల శ్రీనివాస్ అధికారులను కోరారు. ఈ మేరకు పలువురు గ్రామస్తులు మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రవికుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవిష్యత్‌లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయ్యే అవకాశం ఉందని, తరగతి గదులు, క్రీడా స్థలానికి ఇబ్బంది లేకుండా జీపీ భవనాన్ని మరోచోట నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లయ్య, విజయ్, శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

భర్త మోసం చేశాడని భార్య ఆందోళన

పెద్దవంగర : కట్టుకున్న భర్త తనను మోసం చేశాడని భార్య ఆందోళన చేసిన ఘటన మండలకేంద్రంలో మంగళవారం జరిగింది. బాధితురాలు బానోత్ అనూష కథనం ప్రకారం.. మండలంలోని మోత్యాతండా జీపీ పరిధి శంకర్‌తండాకు చెందిన అనూషకు తొమ్మిదేళ్ల కిత కేసముద్రం మండలం చప్పిడిగుట్ట తండాకు చెందిన బానోత్ రాజేశ్‌తో పెండ్లి జరిగిది. రాజేశ్ అత్తమామలను ఇబ్బందిపెట్టడంతోపాటు వేరే అమ్మాయితో చనువుగా ఉండడంతో అనూష పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు పెట్టినా తప్పికొని తిరుగుతున్నాడని తెలిపింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ర